క్లుప్తంగా

ఎంపీపీపై చర్య తీసుకోవాలి



మహబూబాబాద్: మానుకోట మండల ఎంపీపీపై చర్య తీసుకోవాలని వైస్ ఎంపీపీ ఎల్డి మల్లయ్య, ఎంపీటీసీలు రాంచంద్రునాయక్, మంగిలాల్, యాకాంబ్రం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా మండల పరిషత్ నిధులు దుర్వినియోగం చేస్తుందని, ఎంపీటీసీల సంతకాలు లేకుండా నిధులను వాడుకుందన్నారు. బద్రిరామ్ రెడ్డి, రాంచంద్రమ్మ, నరేష్ పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఆర్యవైశ్యులు



మహబూబాబాద్ రూరల్: సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల నరసింహారావు, మండల అధ్యక్షుడు భువనగిరి గిరిధర్ గుప్తా, అమావాస్య అన్నదాన కమిటీ చైర్మన్ జంగాల సదాశివుడు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నలుగురి అరెస్ట్



నర్సింహులపేట: గొర్రెలు, మేకలు దొంగతనం కేసులో నలుగురిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని పీఎస్‌లో వివరాలు వెల్లడించారు.. కొంత కాలంగా నర్సింహులపేట, తొర్రూరు, మరిపెడ మండలాల్లో ఇంటి ముందు కట్టేసిన మేకలు, గొర్రెలను ఎత్తుకెళ్తున్న మండలంలోని పకీరతండాకు చెందిన భూక్య హరికృష్ణ, గుగులోతు గణేష్, గుగులోతు సుమన్, గుగులోతు కల్యాణ్‌లుగా గుర్తించినట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారి నుంచి 4గొర్రెలు, 5 మేకలు సుమారుగా రూ. 1,50,000 విలువ గల వాటిని స్వాధీనం చేసుకొని, ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్సై సతీష్‌ను, ఏఎస్సై వెంకన్న పాటుతో పలువురు సిబ్బందిని అభినందించారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

డోర్నకల్: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కేసులో కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు తెలిపారు. మంగళవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును సోమవారం రాత్రి సుభాషిని పక్కన నిలిపిన బస్సు డ్రైవర్ ఖయ్యూం భోజనం చేస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన బంకట్‌సింగ్ తండాకు చెందిన కారు డ్రైవర్ సురేష్ గొడవ పడి ఖయ్యూంపై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. ఖయ్యూం ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిత్వం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికి దరఖాస్తు అందజేశారు.

అధ్యక్షుడిగా కృష్ణమాచార్యులు

కేసముద్రం: మహబూబాబాద్ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడిగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అర్చకులు టి.కృష్ణమాచార్యులు ఎన్నికయ్యారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఫిబ్రవరి 2న జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాస నాగమణి మంగళవారం తెలిపారు. అండర్ 8, 10, 12, 14 బాలబాలికలకు అథ్లెటిక్ ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 9052670288 ఫోన్ నంబర్‌ను సంప్రందించాలన్నారు.

పొంగులేటిని కలిసిన శ్రీధర్

మహబూబాబాద్ రూరల్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి శ్రీధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు ఏదైనా కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విన్నవించారు.

గాంధీ మార్గం అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. గాంధీ చూపిన మార్గం అనుసరణీయమన్నారు. 200 ఏళ్ల బ్రిటిష్ పరిపాలనలో మగ్గిపోయిన భారత జాతి విముక్తికి మహాత్మాగాంధీ, ఇతర స్వతంత్ర సమరయోధులతో కలిసి శాంతి, అహింస అనే ఆయుధాలతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ప్రపంచ దేశాలు గాంధీమార్గాన్ని అనుసరించి అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని గుర్తు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



కేసముద్రం: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



మహబూబాబాద్ అర్బన్: ఈనిగపురం ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



మహబూబాబాద్ రూరల్‌లో..



గూడూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



బయ్యారంలో..



కురవి: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, వైద్యులు



పెద్దవంగరలో..



గార్లలో..



తొర్రూరులో..

రౌండ్‌టేబుల్ సమావేశం

కేసముద్రం: మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశంలో ముంచుకొస్తున్న మనువాద ప్రమాదం, దేశంలో లైకిక శక్తుల పాత్ర అనే అంశంపై వివిధ పార్టీల, ప్రజాసంఘాల, కుల సంఘాల ప్రతినిధులతో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకుబ్‌రెడ్డి, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, యాకుబ్‌రెడ్డి, ఉపేందర్, మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, వల్లం దాసు రవి పాల్గొన్నారు.

నమోదు చేసుకోవాలి

నెల్లికుదురు/మరిపెడ రూరల్: త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును చివరి తేదీ ఫిబ్రవరి 6లోపు నమోదు చేసుకోవాలని తహసీల్దార్లు రాజు, సైదులు మంగళవారం తెలిపారు.

మహబూబాబాద్ అర్బన్: పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

పెద్దవంగర: నేటి యువత విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎస్సై పిల్లల రాజు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రీడలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమంలో హరికృష్ణ, మహేష్, రాంచరణ్ పాల్గొన్నారు.

భూగర్భ నీటి మట్టాన్ని పెంచాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం కల్లెం వెంకటరెడ్డి

మహబూబాబాద్ రూరల్: మూడో ప్రపంచ యుద్ధం వస్తే అది నీటి కోసమే అని ఆమనగల్ జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కల్లెం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్ల కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నీటి సంరక్షణకు మన పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యాంలు, గట్లు నిర్మించి భూగర్భ నీటిమట్టాన్ని పెంచాలన్నారు. నీటిని ఆదా చేయకపోతే పంటల ఉత్పత్తికి, తాగునీటికి కొరత ఏర్పడి ప్రపంచ దేశాల మధ్య వైఫల్యాలు సృష్టించబడి నీటి కోసం కొట్లాటలు మొదలై అది మరో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందన్నారు. అంతిమంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, నేల సంరక్షణ అనివార్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలాష్టి రమేష్, దేశబోయిన వెంకన్న, జనార్దన్, బాలాజీ, కారుపోతుల యుగంధర్, ఎర్త్ లీడర్స్ అశ్విత, లింగన్న, వైష్ణవి, సందీప్ పాల్గొన్నారు.

శునకాల స్వైరవిహారం



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో పిచ్చికుక్కల దాడిలో ముగ్గురు వ్యక్తులు, గేదే గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కందుకూరి దాసు, అనిల్, కొమురయ్య అనే వ్యక్తులు, వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా పిచ్చికుక్కలు ఒక్కసారిగా వారిపై ఎగబడి కాళ్లపై కరిచాయి. అదే విధంగా ఓ రైతుకు చెందిన గేదేపై కుక్కలు దాడిచేసి గాయపర్చాయి.

ఎరువుల షాపుల తనిఖీ

గంగారం: మండలంలోని కోమట్లగూడెం, పెద్ద ఎల్లాపురం గ్రామాలలో ఎరువుల షాపులను గంగారం మండల వ్యవసాయాధికారి జక్కుల ఉదయ్ మంగళవారం తనిఖీ చేశాడు. రికార్డులను పరిశీలించాడు. ఏఈఓ ధరనేష్ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి



డోర్నకల్: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది



మరిపెడ రూరల్: గిరిపురంలో..

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వైద్యులు కోరారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా మంగళవారం పలు గ్రామ పంచాయతీల్లో వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. - సాక్షి నెట్‌వర్క్



దంతాలపల్లిలో..

యూటీఎఫ్ మండల కమిటీల ఎన్నిక



శ్రీనివాస్, అధ్యక్షుడు



సమ్మయ్య, అధ్యక్షుడు

గూడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సంఘం మండల శాఖను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, ఉపాధ్యక్షుడిగా పిండి అనిల్‌కుమార్, అజ్మీర వనజ, కోశాధికారి దబ్బకట్ల రమేష్, కార్యదర్శులుగా దేవేందర్, రాజు, శ్రీలత, సాధికాసుల్తాన, ఆటిట్ కమిటీ కన్వీనర్‌గా స్వామినాథన్, భాగ్యలక్ష్మి, సాంస్కృతిక కార్యదర్శి ఆలూరి విలియంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గంగారం: టీఎస్ యూటీఎఫ్ గంగారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మల్కం వీరస్వామి తెలిపాడు. మండల అధ్యక్షుడిగా సువర్ణపాక సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వజ్జ శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా వట్టం అనూష, కోశాధికారిగా చుంచ శ్రీనివాస్, కార్యదర్శులుగా ఈసం అమరనాథ్, ఈరులాల్, పుల్సం కవిత, కొప్పుల ప్రవళిక, ఆడిట్ కమిటీ కన్వీనర్లు మంగీలాల్, భూర్క కృష్ణ, సునీతలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



కురవి: సర్పంచ్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ వెంకటరెడ్డి

మహబూబాబాద్ రూరల్: పదవీ కాలం పూర్తి కాబోతున్న సందర్భంగా మండలంలోని ఇస్లావత్ తండా సర్పంచ్ బోడ లక్ష్మణ్, వార్డు సభ్యులకు గ్రామప్రజలు, గ్రామ అధికారులు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ పాషా, న్యాయవాది దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, బానోత్ రతీరామ్ పాల్గొన్నారు.

కురవి: ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వ్యక్తులు తమ కాల పరిమితిలో ప్రజల మన్ననలు పొందేలా పనిచేసినప్పుడే సార్థకత లభిస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్‌తోపాటు వార్డు సభ్యులను ఆయన ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలపరిమితి ముగియడంతో సన్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాములు, వార్డు సభ్యులు రాంబాబు, బస్వభవాని, ఉపేందర్, వెంకటలక్ష్మి, ఎండి జాఫర్‌ఖాన్, ఈర్ల వీరమ్మ, తుర్క మల్లేశ్వరీ, ఆసోధురాజు, రాగం వసంత, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పదవులు ఉన్న లేకపోయినా భాగస్వామ్యం అవుతామని సర్పంచ్ మెత్కూరి రవీంద్రాచారి అన్నారు. మంగళవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీకాలం ముగియనున్న సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సుజాత, వార్డు సభ్యులు పెంట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, ఉమ్మగాని ఏల్లాగౌడ్, ఎంపీటీసీ మేరుగు మాధవి పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బాలుర పాఠశాలలో..



కేసముద్రం: ఇనుగుర్తి జెడ్పీహైస్కూల్‌లో..



కురవిలో..

పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థుకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - మహబూబాబాద్ అర్బన్/కేసముద్రం/కురవి

సంక్షిప్త సమాచారం

కెనాల్ పరిశీలన

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు గ్రామ పరిధిలో ఉన్న 15ఆర్–డీబీఎం–48 కెనాల కాలువను ఎస్ఆర్ఎస్పీ డీఈ రాందాస్, ఏఈ కిషన్ నాయక్ పరిశీలించారు. గ్రామ పరిధిలోని మామిడి కుంట, నడిమి చెరువులోకి కెనాల్ నీరు రావడంలేదని ఇటీవలే మునిగలవీగడు రైతులు ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్సారెస్పీ అధికారులు పరిశీలించారు.

పారిశుధ్య కార్మికులను సన్మానం



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో గాంధీపార్క్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి పారిశుధ్య కార్మికులను సన్మానించి గిఫ్ట్‌ప్యాక్‌లు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, వాసవి క్లబ్ సభ్యుడు కృష్ణమూర్తి, జవాన్లు శ్రీను, చిరంజీవి పాల్గొన్నారు.

పింఛన్లు మంజూరు చేయాలి

గార్ల: మండలంలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం గార్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చీడపీడల నివారణకు చర్యలు

పెద్దవంగర: చీడపీడల నివారణకు చర్యలు చేపట్టాలని మండల ఇన్‌చార్జ్ ఉద్యానవనశాఖ అధికారి రాకేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రుతండా పరిధిలోని మిర్చి, తమాట, బెండ, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా చీడపీడల నివారణకు స్థానిక రైతులకు పలు సూచనలు చేశారు.

సన్మానం

గార్ల: మండలంలోని మద్దివంచ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంలు సీతారాంరెడ్డి, ఎం.పద్మలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లోకేష్, మహేష్‌కుమార్, అనిల్, యాకూబ్, ఉదయ్, సురేష్ పాల్గొన్నారు.

చదువుపై మక్కువ పెంచేలా బోధన చేపట్టాలి

పెద్దవంగర: ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుపై మక్కువ పెంచేలా బోధన చేపట్టాలని మండల నోడల్ అధికారి బుదారపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని శంకర్ తండా, పోచంపల్లి గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు యాకుబ్, దేవేందర్, మేతీరాం, వెంకన్న పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన నాయకులు

బయ్యారం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతోపాటు జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసలయ్య, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సోమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న యువకుడు

కొత్తగూడ: దారిలో దొరికిన సెల్‌ఫోన్‌ను యువకుడు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. రామన్నగూడెం గ్రామానికి చెందిన బానోతు అశోక్ ఆటోలో వస్తుండగా వేలుబెల్లి సమీపంలో సెల్‌ఫోన్ దొరికింది.సెల్‌ఫోన్‌ను ఎస్సై నగేష్‌కు అప్పగించాడు. సెల్‌ఫోన్ జియో సంస్థలో పని చేస్తున్న శ్రీధర్‌కు సంబంధించినదిగా గుర్తించి అతనికి అప్పగించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెనుగొండ ప్రవీణ్‌కుమార్ గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ఉద్యోగిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంకా బద్రినారాయణ, వరంగల్ జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, రాజేందర్ పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

కురవి: నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసేంత వరకు విద్యార్థులు పోరాటం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వికాస్, మండల కన్వీనర్ సాయికుమార్, వెంకన్న, ప్రకాశ్, నాగేష్, లావణ్య, పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

బయ్యారం: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోవ తరగతి విద్యార్థులకు ఫలితాల సాధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించాడు. సందేహాలు ఉన్న వారు తమ సెల్‌నంబర్ 99893 10141 ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దేవేంద్రాచారి, అదనపు ఎస్సై శ్రీనివాస్, ఉపాధ్యాయులు భిక్షం, వెంకన్న, రవీందర్, సుధాకర్, రమణమ్మ, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు సైన్స్ పరికరాల బహూకరణ

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు రూ.75వేల విలువైన రసాయనాలు, సైన్స్ పరికరాలు, జీవశాస్త్ర నమూనాలు మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఓమ ఉదయ్, బత్తిని రాంబాబు, చెన్నబోయిన వీరేందర్, హెచ్‌ఎం ఎండి వాహిద్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

గంగారం: గంగారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ సరోజన అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ఆయా శాఖ సమీక్షను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ ఆధ్వర్యంలో సర్పంచ్‌లను, ఎంపీడీఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రమ సురేష్, ఎంపీడీఓ అపర్ణ, వైస్ ఎంపీపీ వీరభద్రపోతయ్య, సర్పంచ్‌లు బాలకృష్ణ, వెంకటలక్ష్మి, సుగుణ, సారా లక్ష్మీ, మద్దెల సాంబయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి: జాతీయ ఉపాధి హామీ పనులను ప్రతి గ్రామంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకల హిమబిందు, ఎస్ఆర్పీ రాజు, డీఆర్పీ సునీత, కార్యదర్శి కొండ మధు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు పరిధిలో పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశాడు. మంగళవారం వార్డు వాసులు ధర్నా చేసి, కమిషనర్ ప్రసన్నరాణికి వినతిపత్రం అందజేశారు.